# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 20 | జూన్ | 2024 | పేజీలు : 5

## గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 19, ప్రజాజ్యోతి:** గోదావరి వరదలు ముంపునకు గురి అయ్యే మండలాలు మరియు గ్రామాలను వరదలు తాకిడి ఎంత మేరకు ఉంటుందో అంచనా వేసుకొని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఇన్చార్జి ప్రాజెక్టు ఆఫీసర్ జితేష్ వి పాటిల్ అధికారులకు ఆదేశించారు. బుధవారం నాడు భద్రాచలంలోని గోదావరి వరదలు వచ్చే ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ముందుగా విస్సా కాంప్లెక్స్ లోని వరదలకు మిగతా 2 లో..



- ఏం కొనేటట్లు లేదు... ఏం తినేటట్లు లేదు....
- ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు...
- రూ.500 తీసుకువెళ్తే సరుకులు రాని పరిస్థితి...!
- రూ. 850 లకు వంట గ్యాస్
- కష్టంగా మారిన పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు..!
- సామాన్యుడికి అందనంత ఎత్తులో ధరలు

2 లో

# ఎట్ల బతుకుడో..!




**కూరగాయల నుంచి నిత్యావసర వస్తువుల వరకు రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. రూ.500 తీసుకెళ్తే సరుకులు రాని పరిస్థితి నెలకొంది. కేంద్రంపై రాష్ట్రం, రాష్ట్రంపై కేంద్రం నెట్టేసుకోవడం తప్ప ధరల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వంట గ్యాస్ ధర రూ.850 ఉండగా, నిత్యావసర ధరలు చెప్పనవసరం లేదు. పేద, మధ్య తరగతి ప్రజలు బతకడం కష్టంగా మారిందనే చెప్పొచ్చు. ఎండలు ఎలా మండుతున్నాయో అంతకంటే ఎక్కువగా పెరిగిన ధరలు కుటుంబంలో మంటలు రేపుతున్నాయి. కూరగాయల నుంచి నిత్యావసర వస్తువుల ధరల రేట్లు అధికంగా పెరిగాయి. ఇంతగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.**

■ ఇల్లందు, ప్రజాజ్యోతి

## జర్నలిస్టులకు... ఇళ్లస్థలాలు కేటాయిస్తాం

**హెల్త్ కార్డులతో సహ సమస్యలను పరిష్కరిస్తాం**

**టియూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి**

**మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 19, ప్రజాజ్యోతి** వర్కింగ్ జర్నలిస్టులకు అతి త్వరలోనే ఇళ్లస్థలాలు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఖమ్మంలోని ఉషాహరి కన్వెన్షన్‌లోని అమర్‌నాథ్ ప్రాంగణంలో జరుగుతున్న టియూడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర మూడో మహాసభలను మంత్రి ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు తాను ఈ సభలకు వచ్చే మిగతా 2 లో..

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




● లోపలి పేజీల్లో...

## గంజాయి అక్రమ రవాణా పై...

# ఉక్కుపాదం

**360 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు..**

**గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు : ఎస్పీ రోహిత్ రాజ్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 19, ప్రజాజ్యోతి:** గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. టాస్క్ ఫోర్స్ పోలీసుల ప్రత్యేక నిఘాతో గంజాయి రవాణాను సమర్థవంతంగా అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు. బుధవారం జిల్లాలోని రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న వారిని పట్టుకుని భారీగా గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. పాల్వంచ పట్టణంలోని జి సీ సి గౌడౌన్ ఎదురుగా సాయంత్రం 4 గంటల సమయంలో పాల్వంచ ఎస్సై-2 రాఘవ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా ఒక మారుతి బలెనో టీఎస్ 10 సిడిటి ఆర్ 9062 అను నంబరు గల కారులో తరలిస్తున్న 202 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. దీని విలువ సుమారుగా రూ. 50,55,000/-లు ఉంటుంది. ఇట్టి గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, డొంకరాయి మిగతా 2 లో..

# ఎట్ల బతుకుడో..!

ఇల్లందు, జూన్ 19, ప్రజాజ్యోతి: రవాణా ఛార్జీల పెంపు పేరుతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పప్పు దినుసుల ధరలు కిలోకు రూ.10 నుంచి రూ.30 వరకు పెరిగాయి. నెల రోజుల క్రితం కిలో రూ.100 ఉన్న కందిపప్పు, పెసరపప్పు, మినప్పప్పు, వేరుశనగల ధరలు ప్రస్తుతం రూ.120 నుంచి రూ.160 చేరాయి. ఉత్పత్తిదారుడు నుంచి హెూల్ సేల్ వ్యాపారికి, అక్కడి నుంచి రిటైలర్ కు వచ్చే సరికి ధరల్లో భారీగా తేడా ఉంటుంది. మినప్పప్పు కూడా హెూల్ సేల్ లో రూ. 130 ఉంటే రిటైల్ లో రూ. 135 వరకు ఉంది. కందిపప్పు రూ. 180 నుంచి రూ. 190 వరకు ఉంది. ఇక పెసరపప్పు రూ.120, ఎర్రపప్పు రూ. 90 వరకు రిటైల్ లో వినియోగదారులకు అందుతుంది. పల్లిలు (వేరుశనగ) ధర రిటైల్ మార్కెట్ లో రూ.100-110 నుంచి రూ.130 కి చేరుకుంది. సూపర్ మార్కెట్ లలో ప్యాకింగ్ పప్పు దినుసుల ధరలు సామాన్యుడికి అందుబాటులో లేనంతగా పెరిగాయి. ఇక చింతపండు కూడా రిటైల్ మార్కెట్ లో రూ.110 నుంచి రూ.120 వరకు చేరింది. ఎండు మిర్చి కిలో రూ. 160 నుంచి రూ.200 వరకు పెరిగింది. దొడ్డు ఉప్పు ధర కిలో రూ. 7 ఉండగా ప్రస్తుతం రూ. 15 కి చేరింది. గత 14 ఏళ్లుగా అగ్గిపెట్టె ధర రూపాయి మాత్రమే ఉండగా... ఇటీవల దానిని రూ.2కు పెంచారంటే ధరాఘాతం ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇండియా ప్రపంచంలోనే అతి పెద్ద వంటనూనె దిగుమతిదారు. మన అవసరాల్లో దాదాపు 60 శాతం విదేశాల నుంచే వస్తుంది. భారతీయులు అత్యధికంగా వినియోగించే వంటనూనె పామాయిల్ ఈ ఏడాది 45 శాతం పెరిగింది. ఉక్రెయన్, రష్యా పెద్ద మొత్తంలో సన్ ఫ్లవర్ ఆయిల్ తయారు చేస్తాయి. యుద్ధం వల్ల సరఫరాలకు అంతరాయం ఏర్పడింది. ధరలు పెరగడంతో గత నెలలో వంట నూనెల అమ్మకాలు పావు వంతు తగ్గాయని కొందరు హెూల్ సేల్ వ్యాపారులు చెబుతున్నారు. అంతే కాక ఫిబ్రవరిలో రిటైల్ ఇన్ ఫ్లేషన్ వరుసగా రెండవ నెలలో ఆరు శాతానికి పైగా ఉంది. హెూల్ సేల్ రేటు 13 శాతం కంటే ఎక్కువగా పెరిగింది. క్షేత్రస్థాయిలో తనిఖీలు కొరవడడం, కొందరు అధికారుల నిర్లక్ష్యంతో ధరల పెరుగుదలను నియంత్రించడంలో విఫలమవుతున్నారు. రేట్లను సూచించే పట్టికను ప్రతి దుకాణం ముందు ప్రదర్శించాలని అధికారుల ఆదేశాలను చాలామంది భేఖాతార్ చేస్తున్నారు. మార్కెట్ లో కృత్రిమ కొరత సృష్టించే శక్తులు తయారై ధరలను శాసించడానికి తమ శాయశక్తులా ప్రయత్నిస్తాయి. ఆదిలోనే ఇలాంటి దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేయకపోతే నిత్యావసర సరుకులు కూడా సామాన్యుడికి అందని ద్రాక్షగా మిగిలే అవకాశం ఉంది.

### పెరిగిన కూరగాయల ధరలు

ప్రస్తుతం మార్కెట్ లో కూరగాయల ధరలు భారీగానే పెరిగాయి. టమాటా కిలో రూ. 80, బీరకాయ రూ. 70, బెండకాయ రూ. 80, పచ్చి మిర్చి రూ. 70, వంకాయ రూ. 50, క్యాబేజీ రూ. 50, క్యారెట్ రూ. 100, దొండకాయ రూ. 60, చిక్కుడు రూ. 70, గోరు చిక్కుడు రూ. 50 గా ఉన్నాయి.

### చికెన్ ధరలు అధికం



మాంసప్రియులకు చికెన్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ప్రస్తుతం స్కిన్ లెస్ ధర కిలో రూ.280, చికెన్ లైవ్ రూ.170 ఉండగా, స్కిన్ తో రూ.260, బోన్ లెస్ రూ.560 ఉంది. వేసవి కాలం కావడంతో ధరలు మరింతగా పెరిగాయి. కోళ్ల ధాన ధరలు భారీగా పెరగడం కూడా ప్రధాన కారణమే. కోళ్లకు ఎక్కువగా సోయా చెక్క, మొక్కజొన్న ధాన వేస్తారు. క్వింటా సోయా చెక్క గతంలో రూ.4800 ఉండగా ప్రస్తుతం రూ.7000 లకు చేరింది. ఈకారణం వల్లనే చికెన్ ధరలు పెరిగినట్లు స్పష్టమవుతుంది. మటన్ ధర ప్రస్తుతం రూ.800 నుంచి రూ.850 ఉంది. ఇలా ధరలు పెరగడం వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలు జీవనం కొనసాగించాలంటే కష్టమనే చెప్పొచ్చు..

## గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన పంపింగ్ మోటార్లను మరియు వరద ఎక్కువైనప్పుడు గోదావరిలోకి వదిలే కనెక్షన్ సంబంధించిన పరికరాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మించే కరకట్ట ప్రదేశాలను వరద ముంపునకు గురి అయ్యే కొత్త కాలనీలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరి వరద పెరిగిన కొద్దీ సి డబ్ల్యూ సి అధికారులు గంటకు ఒకసారి లెవెల్ చూస్తూ ఉండాలని, వరద పెరిగే కొద్దీ నీటిని ప్రత్యేకమైన మోటార్లు అమర్చి వాటి ద్వారా గోదావరిలోకి నీటిని వదిలి వేస్తూ ఉండాలని అవసరమైతే మోటార్లు అదనంగా ఉంచుకోవాలని అన్నారు. గోదావరి వరదలు పెరిగిన కొద్దీ జనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రజలు ఎవరిని గోదావరి కరకట్ట వైపు రాకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఇరిగేషన్ అధికారులు సి డబ్ల్యూ సి అధికారులు ఏమాత్రం అజాగ్రత్త చేసిన జరగవలసిన నష్టం జరిగిపోతుందని, అందుకు ముందుగానే ప్రమాదాన్ని పసిగట్టి అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. త్వరలో గిరిజన గ్రామాలు వరద తాకిడికి గురికాకుండా ప్రత్యేక చర్యలతో పాటు శాశ్వత పరిష్కారం చేపట్టాలని, అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. ఇప్పటినుండే పునరావాస కేంద్రాలు అవసరమైన చోట ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామాలలో వరద వచ్చే సూచనలు ఉన్నాయని తెలవ గానే ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఏమాత్రం వరద వచ్చిన వెంటనే ఆ గ్రామాలలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి నిర్దిష్టమైన ప్రణాళికలు సంబంధిత అధికారులు తయారు చేసుకోవాలని అన్నారు. వరద తాకిడికి గురి అయ్యే గ్రామాల ప్రజలకు, పశువులకు ప్రాణ నష్టం జరగకుండా చూడాలని అన్నారు. అలాగే వర్షాలు పడినప్పుడు నీరు డ్రైనేజీలలో నిలవ ఉండ కుండా త్వరగా బయటికి వెళ్లిపోయే విధంగా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని, ఏమాత్రం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోతే నీరు నిలిచిపోయి ఇండ్లలోకి నీరు వచ్చే అవకాశం ఉందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్పీ పరితోస్ పంకజ్, ఆర్డీవో దామోదర్ రావు, ఇరిగేషన్ ఈ ఈ రాంప్రసాద్, డి ఈ వెంకటేశ్వరరావు, డిపిఓ సుధీర్, తాసిల్దార్ శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా పై ఉక్కుపాదం

అటవీ ప్రాంతం నుండి మెగావత్ జైపాల్, తండ్రి. లక్ష్య, వయస్సు 34 సం. లు., మోమిన్ పేట మండల్, వికారాబాద్ జిల్లా అను వ్యక్తి 100 ప్యాకెట్ల నిషేధిత గంజాయిని కారులో తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్యా తండా వద్ద ఎస్సై సైదా రవుఫ్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక మారుతి బ్రెజా టిజి 03 0141లో కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు పెనుగొండ వెంకట రాజు మరియు బోదాసు తిరుపతిలు 79 ప్యాకెట్లలో 158 కేజీల గంజాయిని ఒరిస్సా రాష్ట్రం మల్కాన్ గిరి ప్రాంతం నుండి మహారాష్ట్ర, షోలాపూర్ నకు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. దీని విలువ సుమారుగా రూ.39,50,000/- ఉంటుంది. బుధవారం ఈ రెండు ఘటనలలో సుమారుగా రూ.90,00,000/-(తొంభై లక్షలు) విలువ గల 360 కేజిల నిషేధిత గంజాయిని స్వాదీనం చేసుకుని రవాణాకు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేసి అట్టి వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపడమైనది.

## జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయిస్తాం







(మొదటి పేజీ తరువాయి)


ముందే ముఖ్యమంత్రితో చర్చించి వచ్చానన్నారు. గత పదేళ్లుగా జర్నలిస్టులు భావ ప్రకటన చేయడానికి కూడా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికీ తెలుసునని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం జర్నలిస్టుల డిమాండ్లను నూరుశాతం పరిష్కారం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రధానంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి కొన్ని చోట్ల మంజూరైనప్పటికీ కోర్టులో వివాదం ఉందని, వాటి ద్వారా క్లియరెన్స్ వచ్చినప్పటికీ గత ప్రభుత్వం స్థలాలు ఇవ్వలేదని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీడియా అకాడమీ ఛైర్మన్‌గా ఐజెయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిని నియమించామన్నారు. ఆయన జర్నలిస్టుల సమస్యల పై సమగ్రంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారని అన్నారు. వారితో చర్చించి జర్నలిస్టుల ఇళ్లస్థలాలు ఇచ్చే విషయంలో ఒక సమగ్రమైన పాలసీని తీసుకొస్తున్నామని అన్నారు. ముందుగా ఖమ్మం నగరంలో ఇదివరకే జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపునకు ఒక జిఓ ఇచ్చారని, ఆ జీఓ అమలుకు ఇంకొంత పని ఉన్నప్పటికీ దానిని పరిష్కరించి కొద్దిరోజుల్లోనే ఇళ్లస్థలాలు ఇస్తామని అన్నారు. ముందుగా ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయిస్తామన్నారు. జిఓ ప్రకారం స్థలం కొంత తక్కువగా ఉన్నందున వేరే చోట ఆ స్థలాన్ని కేటాయించే విషయంలో జిల్లా కలెక్టర్‌తో తాను మాట్లాడి సాధ్యమైనంత త్వరగా స్థలాలు కేటాయించాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అక్రిడేషన్, హెల్త్ కార్డులు వంటి జర్నలిస్టుల డిమాండ్లు సమంజసమైనవని, గొంతెమ్మ కోర్కెలు కావని ఆయన అన్నారు. అక్రిడేషన్ల రెన్యువల్ మరో మూడు నెలల వరకు చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

### జర్నలిస్టులు వృత్తినైపుణ్యం పెంచుకోవాలి : కె.శ్రీనివాసరెడ్డి

వర్కింగ్ జర్నలిస్టులు వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సమాజంలో ఆ వృత్తి పట్ల గౌరవాన్ని పెంచుకునే బాధ్యత కూడా వర్కింగ్ జర్నలిస్టులపైనే ఉందని ఆయన అన్నారు. మహాసభల్లో ఆయన ప్రసంగిస్తూ గత పదేళ్ల నుండి ఒక సమాచార శాఖా మంత్రి జర్నలిస్టుల వేదికపై కూర్చోవడం ఇదే తొలిసారి అని అన్నారు. గత పదేళ్లుగా జర్నలిస్టులు తమ సమస్యలను చెప్పుకునేందుకు నాటి ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేదని, ఇక సమాచార శాఖ అంతర్ధానం అయిపోయిందని ఆయన అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలనే ఒక మంచి ఉద్ధేశమున్న వ్యక్తి సమాచార శాఖా మంత్రి కావడం సంతోషకరమన్నారు. దేశంలో మోడల్ ప్రెస్‌క్లబ్ అనే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నారని అన్నారు. ఆ బిల్లును న్యాయకోవిదులు, ఐఏఎస్ అధికారులు కలిసి రూపొందించారని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అదే తరహ బిల్లును తెలంగాణ రాష్ట్రంలో అమలులోకి తేవాలని సూచించారు. గత ప్రభుత్వం అకాడమీకి వంద కోట్లు కేటాయించినట్లు తాను ఓ పత్రికల్లో చదివానని, తాను ఛైర్మన్‌గా వచ్చిన తర్వాత అది నిజం కాదని తేలిందని, ఇలాంటి అవాస్తవపు ప్రకటనలు మానుకోవాలని హితవుపలికారు. జర్నలిస్టు ఉద్యమం రెండు తెలుగు రాష్ట్రాల్లో బలంగా ఉందని ఆయన పేర్కొన్నారు. 20 ఏళ్ల తర్వాత తనను మళ్లీ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రికి, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఈ సభలో ఐజెయు మాజీ అధ్యక్షులు ఎస్ఎన్ సిన్హా మాట్లాడుతూ జర్నలిజం ప్రస్తుతం ప్రమాదంలో ఉందని, నిత్యం దాడులతో కాలం గడుస్తోందన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు జర్నలిస్టు వ్యవస్థ స్వేచ్ఛగా సాగాలన్నారు. ఇంకా ఈ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ అధ్యక్షోపన్యాసం చేశారు. మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, ఐజెయూ మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ తదితరులు ప్రసంగించారు.

ఈ సభలో ఐజెయూ సెక్రటరీ జనరల్ బల్విందర్ సింగ్ జమ్మూ, రాష్ట్ర గిడ్డంగుల నిర్వహణా సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, ఐజెయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎంఏ మాజిద్, ఐజెయూ కార్యదర్శులు వై.నరేందర్ రెడ్డి, డి.సోమసుందర్, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, ఆలపాటి సురేష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సౌహార్ధ ప్రతినిధులుగా రాష్ట్ర మహాసభలకు సౌహార్ద్ర ప్రతినిధులు గా వివిధ రాష్ట్రాల నుండి ఐజెయు నాయకులు మాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు డిఎస్ఆర్ సుభాష్, పాండిచ్చేరి రాష్ట్ర అధ్యక్షులు మత్తి మహారాజా, ఛత్తీసఘడ్ రాష్ట్ర అధ్యక్షులు పిసి రాత్, కర్నాటక రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, మహారాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గుండారి, ప్రమోద్ కారత్, చిన్నపత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్‌బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్, రాష్ట్ర ఫొటో జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి హరి హాజరై ప్రసంగించారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జయంతి వేడుకలు



**జూలూరుపాడు, జూన్ 19, ప్రజాజ్యోతి**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . కార్యకర్తలు నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్ మాట్లాడుతూ మీ పట్టుదల, ఓపిక ఎంతో మందికి స్పూర్తిని ఇచ్చిందన్నారు. మీరు ఇలాంటి స్పూర్తిని కొనసాగిం చాలని కోరుకుంటున్నామన్నారు. మీ నిజాయితీ కలిగిన కృషితో ప్రజలకు సేవ చేస్తూ, మీకు మంచి ఆరోగ్యం, సంతోషం, విజయాలను సమృద్ధిగా ఇవ్వాలని కోరుకుంటున్నాననీ మంగీలాల్ అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి అరునెలలు గడిచాయి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఉచిత హామీలను నెరవేర్చా మన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 200. యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంచామని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వం మరింత బలంగా బలపరిచి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే మా లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం ఎంపీటీసీ మధుసూదన్ రావు , ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, నర్వనేని పుల్లారావు, యల్లంకి చిన్న నాగేశ్వరావు, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, లకావత్ లచ్చు నాయక్, రామ్ శెట్టి రాంబాబు, నున్న రంగారావు, కొల్లిపాక వెంకటేశ్వర్లు , పురస్తాపురపు శ్రీను, రామ్ శెట్టి నాగేశ్వరరావు , గోపు రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, మిర్యాల కిరణ్ కుమార్, దేవరకొండ కిరణ్ , గూగులోతు రాంబాబు, పనితీ వెంకటేశ్వర్లు, శ్రీను, చంద్రగిరి అన్వేష్, మంద సురేష్ , మంద దేవేందర్, కాకటి నగేష్, నారాపోగు వెంకటేశ్వర్లు, ఇల్లంగి సుందర్ రావు, పత్తిపాటి మోహన్, పోతురాజు నరసింహా రావు,కల్లోజి దినేష్ , వేమూరి ప్రవీణ్ గోలి సిలవరాజు, గూగుల్ ప్రియాంక,అనగంటి లక్ష్మి, జ్యోతి, భోగ లక్ష్మి, సిరిపురపు మంజుల,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేము వలసవాదులం కాదు ఆదివాసీ మూలవాసులం

**- ఎస్టీ సర్టిఫికెట్లు అందజేసి, పోడుభూములకు హక్కు పత్రాలు అందించాలి.**

**- వలస ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని భారీ ర్యాలి**

**- తాహసిల్దార్, రేంజర్ కు వినతి పత్రం**






**ములకలపల్లి, జూన్ 19, ప్రజాజ్యోతి:**

మేము వలస వాదులం కాదు ఆదివాసీ మూలవాసులం మమ్ములను వలసవాదులగా చూపిస్తూ, ప్రభుత్వాలు మా హక్కులను కాల రాస్తున్నాయంటూ వలస ఆదివాసి సమస్యలపై బుధవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. చత్తీస్గడ్ నుంచి వలస వచ్చిన ఆదివాసీలను ఎస్టీలుగా గుర్తించాలని వారు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పత్రాలు ఇవ్వాలని కోరుతూ హెచ్ పి పెట్రోల్ బంకు నుంచి మొదలైన ర్యాలీ తాహాసిల్దార్ కార్యాలయం వరకు సాగింది. తాహాసిల్దార్ పుల్లారావు, అటవీ క్షేత్ర అధికారి రవి కిరణ్ కు ఆదివాసీలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ ముందు జరిగిన కార్యక్రమాలుదేశించి మడకం రవి మాట్లాడారు. వలస ఆదివాసీలపై వివక్ష కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా ఈ ప్రాంతంలో నివాసం ఉంటూ పోడు వ్యవసాయం చేస్తున్న వారికి హక్కు పత్రాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు జాప్యం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రం ఛత్తీస్గఢ్లో ఆదివాసీలుగా ఉన్న తమను ఇక్కడ ఆదివాసీలు కాదని అనడం భావ్యం కాదన్నారు. ఎస్టీలుగా గుర్తించకపోవడం మూలంగా హక్కుపత్రాలు రావడం లేదని పిల్లల చదువులకు ఇబ్బంది అవుతుందని తెలిపారు. తమ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించకుండా ప్రభుత్వాలు తమను ఓటు బ్యాంకుగా చూడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మడకం సంతోష్, మడవి వీరేష్, ముఖేష్, పోడియం లక్ష్మణ్, పొడియం దినేష్, సోడి చుక్కయ్య, మడివి లక్ష్మణ్, మడివి పవన్ పాల్గొన్నారు.

# అదనపు బాధ్యతలందుకున్న మండల అధికారి

**ఆళ్ళపల్లి, జూన్ 19, ప్రజాజ్యోతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్ళపల్లి ప్రస్తుత మండల పరిషత్ అభివృద్ధి అధికారి నీ. ఆర్ రమాదేవి. అనారోగ్య కారణాల వలన సెలవు పెట్టి ఉన్నందున ప్రస్తుత ఆళ్ళపల్లి మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న. బత్తిన శ్రీనివాసరావు కి . జిల్లా కలెక్టర్ . అదనపు పూర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి ఉన్నందున. మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మండల పరిషత్ కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ . రేసు ఎల్లయ్య. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రేవంత్ పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్ అన్వేష్ వెంకటేశ్వర్లు రమేష్ సతీష్. అనురాధ జీవన్. ఎంపీడబ్ల్యూ. దాసు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం పై అవగాహనా సదస్సు



**జూలూరుపాడు, జూన్ 19, ప్రజాజ్యోతి**

జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లో ప్రపంచ సికిల్ సెల్ డే ని పురస్కరించుకొని బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. మండల మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి సాధారణంగా వారసత్వంగా వచ్చే హిమోగ్లోబిన్-సంబంధిత రక్త రుగ్మతల సమూహం అని, ఇది ఎర్ర రక్త కణాలలో కనిపించే ఆక్సిజన్-వాహక ప్రోటీన్ హిమోగ్లోబిన్లో అసాధారణతను కలిగిస్తుందని, దీనిద్వారా ప్రపంచం లో ఎంతో మంది యిబ్బంది పడుతున్నారు అని తెలిపారు. దీనిని సమయానుకూల రక్త పరీక్షలు, క్రమం తప్పకుండా మందులను వాడడం, మంచి ఆహారాన్ని తీసుకోవడం, మంచి జీవనశైలిని కలిగి ఉండడం వంటి వాటి వల్ల సమర్ధవంతంగా నిర్వహించుకోవచ్చు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, తహసిల్దార్ స్వాతి బిందు, సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ములకలపల్లి, జూన్ 19, ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి కార్యకర్తలతో కలిసి కేక్ కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ అధ్యక్షుడు కరుటూరి కృష్ణ, మాజీ సర్పంచ్ కారం సుదీర్, ములకలపల్లి మాజీ ఉప సర్పంచ్ శనగపటి అంజి, కాంగ్రెస్ మండల నాయకులు గాడి తిరుపతి రెడ్డి, ఖాదర్ బాబా, సురభి రాజేష్, పామర్తి కృష్ణ, వేముల రోశయ్య, కొడిమా వెంకట్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేకు జహీర్, ఎస్సి సెల్ అధ్యక్షులు పాలకుర్తి రవి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దుగ్గి సంపత్ కుమార్ తదితరులు పాల్గున్నారు.

# జీరో కరెంట్ బిల్లు రానివారు దరఖాస్తు చేసుకోగలరు

**ఆళ్లపల్లి, జూన్ 19, ప్రజాజ్యోతి**

గృహజ్యోతి పథకంలో జీరో కరెంట్ బిల్లు రానివారు ఆళ్లపల్లి మండల కార్యాలయం వద్దకు వెళ్లి గతంలో దరఖాస్తు చేసిన వారు దరఖాస్తును సర్దిద్దుకోగలరని కొత్తగా కావ్వల్సిన వారు ఆధార్, రేషన్ కార్డు, కరెంటు బిల్లు, ప్రజాపాలన రశీదు, ఫోన్ నెంబర్., గ్యాస్ బుక్ తీసుకొని వెళ్లగలరు. ప్రజాపాలన ధరఖాస్తు లో ఇచ్చిన ఫోన్ నెంబర్ తీసుకువెళ్లాలి. ఇప్పటికే ప్రజా పాలన లో ధరఖాస్తు చేసుకున్న వాళ్లకు మాత్రమే సరిదిద్దుకోనే అవకాశం ఉంటుంది. కొత్త ధరఖాస్తుకు ఇప్పుడు అవకాశం లేదు. గతంలో ప్రజాపాలన లో ధరఖాస్తు చేసుకున్న వాళ్లు ఒకవేళ గృహ జ్యోతి వద్దు అని టిక్ చేసి ఉంటే వాళ్లకు కూడా సరిదిద్దుకోనే అవకాశం ఉంటుందని తెలిపారు.

# పంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న దుకాణాలకు నోటీసులు

**టేకులపల్లి, జూన్ 19, ప్రజాజ్యోతి:**

మండలంలోని బోడు రోడ్డు సెంటర్ లో ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న దుకాణాలకు బుధవారం అధికారులు నోటీసులు జారీ చేశారు. బోడు రోడ్ సెంటర్ సర్కిల్ లోని రోడ్డు వెంబడి ఉన్న వివిధ రకాల దుకాణాలకు, ఫ్లెక్సీ లు, గొడుగులు, వస్తువులు ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఉంచిన దుకాణదారులకు మండల పంచాయతీ సూచనల మేరకు పంచాయతీ కార్యదర్శి కిరణ్ నోటీసులు ఇవ్వడం జరిగింది. వారం రోజులోపు రోడ్డు వెంబడి ఉన్న దుకాణదారులు వస్తువులను తీయాలని లేనియెడల జెసిబి సహాయంతో తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టర్ ప్రియాంక అలకు ఘనంగా వీడ్కోలు



కొత్తగూడెం, జూన్ 19, ప్రజాజ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేసిన సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా నుంచి హైదరాబాదుకు బదిలీ అయిన కలెక్టర్ ప్రియాంక అలాకు బుధవారం ఐడ ఓసి కార్యాలయంలో జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో 11 నెలల పాటు పనిచేయడం ఆనందంగా ఉందని ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. జిల్లాలో తొలిసారిగా కలెక్టర్ గా పని చేసిన అనుభూతి మరువలేనిదని ఆమె తెలిపారు. అటు వరదల సమయంలో ఇటు ఎన్నికల సమయంలో అధికార యంత్రాంగం సమిష్టిగా పనిచేసి విజయవంతంగా సేవలందించారని అభినందించారు. కలెక్టర్ ను సన్మానించిన వారిలో డిఆర్డిఓ విద్యాచందన, డిఎఫ్ఓ కృష్ణ గౌడ్, డిఆర్డి ఏ అదనపు పీడీ ఎన్. రవి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ఇల్లందు, జూన్ 19, ప్రజాజ్యోతి:

కాంగ్రెస్ అగ్ర నేత, యంపి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కాంగ్రెస్ పార్టీ సంఘాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎనిమిది గంటల పని విధానం అమలు జరపాలి



చర్ల, జూన్ 19, ప్రజాజ్యోతి:

చర్ల మండలంలో ఐఎఫ్టియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో పలు గ్రామ పంచాయతీలోని గ్రామ పంచాయితీ కార్మికులను కలిసారు . అందులో భాగంగానే తేగడ గ్రామపంచాయతీ కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఐఎఫ్టియు కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ తేగడ మరియు చర్ల మండలంలో అనేక పంచాయతీలోని కార్మికులకు నెలల తరబడి జీతాలు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని అన్నారు. జీతాలు ఇవ్వకుండా పనిచేయించుకోవడం సరైన పద్ధతి కాదు అని అన్నారు. జీతాలు ఇవ్వకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె కాలకు జీతాలను వెంటనే ఇవ్వాలని కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రమాదాలు జరిగినప్పుడు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని జీవిత బీమా సౌకర్యం కల్పించాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ప్రతినెల నిర్దిష్ట సమయంలో జీతాలు అకౌంట్లోకి వేయాలని హెల్త్ కార్డులు యూనిఫామ్ లు రక్షణ పరికరాలు ఇవ్వాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశాడు. లేనియెడల కార్మికులందరినీ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తేగడ కార్మికులు రత్నకుమారి జగదీష్ ప్రభాకరు త్రిమూర్తులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన పేరుతో మసి పూసి మారేడు కాయ చేస్తున్న కాంగ్రెస్ పాలకులు

దుమ్ముగూడెం, జూన్ 19, ప్రజాజ్యోతి:



లక్ష్మీనగరం బి. ఆర్. ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ జిల్లా నాయకులు సమావేశం నిర్వహించారు. రావూలపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ గత 60 ఏండ్లపాలనలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అన్యయ ముచేసింది ఎవరో ఒకసారి గుర్తుకు చేసుకోవాలని ప్రాజెక్టుల సందర్శనకు వచినప్పుడల్లా గత కెసిఆర్ ప్రభుత్వం పై బురద చల్లడం పరిపాటి ఆవూతుంది అని అసలు ఖమ్మం జిల్లా ను ఎడారిగా మార్చింది గత పాలకులు కాదా ఏనాడు ఈజిల్లా ను అభివృద్ధి చేయాలనే ఆలోచన గతపాలకులు లేదని ఎంతసేపు ఈ జిల్లాను ఏడారిగానే ఉంచారు అని ఈ జిల్లాకు చెందిన మంత్రులకు ఈ విషయాలు తెలిసిన కూడా మళ్లీ ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా వారి మాటలు ఉన్నాయని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గోదావరి నీళ్లను జిల్లా కు ఏమాత్రం ఉపయోగపడని రాజీవ్ సాగర్ టైలపాడ్ ద్వారా ఆంధ్రకు తరలించాలి అని అప్పటి పాలకులు కుట్రలు పన్నిన పాలకులకు సహకరించింది. ఈ ఇప్పుడు ప్రభుత్వంను నడిపిస్తున్న మంత్రులు కాదా అదే ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశామలం చేయాలనే సంకల్పం తోటి బారినీటిపారుదల ప్రాజెక్టు సీతమ్మ సాగర్ ప్రాజెక్టు ను మొదలుపెట్టి రాష్ట్ర బడ్జెట్లో కాళేశ్వరం ప్రాజెక్టు తరువాత అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించి కాలువలు తీపించి ప్రాజెక్టు పనులు శరవేగంగా జరువుతుంటే ఆపనులనుఅడ్డదారిలో కాంట్రాక్టర్ కమిషన్లు ఇవ్వటం లేదు అనే కక్షతో సీతమ్మ సాగర్ ప్రాజెక్టును అడ్డుకున్నది అప్పటి భద్రాచలం ఎంఎల్ఏ అతని అనుచరవర్గం కాదా.. ఆరోజున పనులను అడ్డుతగలకపోతే ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి నీళ్లతో పచ్చటి పంటలతో కలకలాడేది. అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న అతిపెద్ద ప్రాజెక్టు తాలిపేరు ప్రాజెక్టు నీళ్లను ఈ ఏడూ సకాలంలో ఇవ్వకపోవటం వళ్ళ చర్ల దుమ్ముగూడెం మండలంలోని రైతులు నష్టపోయారని మళ్ళీ అట్లాంటి పరిస్థితులు రాకుండా అధికారులు ఈ ఏడూ రెండుపంటలకు నీళ్లు వచ్చే విధంగా చరియలు తీసుకోవాలని రైతులకు ప్రతిఏటా ఇస్తున్న పంటలపెట్టుబడి సాయంకొరకు ఎదురుచుస్తున్నగాని ఇప్పటి వరకు రైతుబంధు అందని పరిస్థితి ఉన్నదని రైతుకష్టాలను చూసి పెట్టుబడి సాయంకోరకు దళారీలచెంతన అప్పులుచేసి విత్తనాలుతొలకరి దుక్కులకు పెట్టుబడి సాయం చేయాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన రైతుబంధును ఎగతాళిచేసి రైతుకు భిక్షం వేస్తున్నారా మేముఅధికారంలోకి వస్తే ఎకరాకు 15 వేలు ఇస్తామని ప్రగల్బాలు పలికి నమ్మించి ఇప్పుడు అధికారంలోకి వచ్చినాక రైతుబంధుకు ఎగణామ పెట్టారని రైతులను నిండా ముంచారని ఇప్పటికైనా రైతుబంధును రైతుల ఖాతల్లో త్వరిగతిన వేయాలని లేనిపక్షంలో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఎన్నో ఏండ్లుగా పొడుసాగుదారుల కలలను నిజంచేసి కేంద్రప్రభుత్వం అడ్డుతగిలినా కూడా ప్రత్యేక జి ఓ తోటి పోడు పట్టాలను ఇచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిది అని కొన్ని అనివార్య కారణాలతోటి అక్కడక్కడ ఆగిపోయిన పొడుపట్టాలను వెంటనే ఇప్పించాలని బి. ఆర్. ఎస్ ప్రభుత్వం ఉండగా 24గంటలఉచిత కరెంట్ ను అందిస్తే ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని చీకటి కోణంగా మార్చింది అని కరెంట్ కోతలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంది అని ప్రజా పాలన పెరుతోటి అధికారలోకి వొచ్చి ప్రజలకు పాలనను దూరం చేస్తున్నారని అలవిగాని హామీలను ఇచ్చి ఆ హామీలను అమలు చేయలేక లేనిపోని కమిషన్లు వేస్తూ కమిషన్లు పేరుతో కాలయాపన చేస్తున్నారని మీరు ఇచ్చిన హామీలు అమలు చేసేదాక మీమ్ములను వెంటాడు తామని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ. పార్టీ మండల అధ్యక్షకార్యదర్శులు అన్నే సత్యనారాయణమూర్తి కణితి రాముడు. ఎం పి పి రేసు లక్ష్మీ. పార్టీ ఉపధ్యక్షులు తునికి కామేష్. పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు దామెర్లబి శ్రీనివాసరావు. పార్టీ నాయకులు జెట్టి రామకృష్ణ. వాగే కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి

- మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్..





దుమ్ముగూడెం, జూన్ 19, ప్రజాజ్యోతి:

ప్రగళ్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ నిధులు కేటాయించి పనుల ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వంని డిమాండ్ చేశారు. బుధవారం ఎలమంచి సీతారామయ్య భవన్ నందు సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు సిపిఎం దుమ్ముగూడెం మండల కార్యదర్శి కామ్రేడ్ కారం పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు . ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న ప్రగలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధుల కేటాయించడం లేదు ఎన్నికలు వచ్చినప్పుడు పేపర్లకు ప్రెస్ మీట్లకు వాగ్దానాలు చేస్తున్నారు. తప్ప నిధులు కేటాయించడం లో శూన్యం ప్రగలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మిస్తే సున్నం బట్టి నుండి కొత్తపల్లి వరకు సుమారు 30 నుండి 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని దానివల్ల రైతులు రెండు పంటలు పండించుకొనే అవకాశంఉందని రైతులంతా వేల కళ్ళతో ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతులకి సకాలంలో విత్తనాలు ఎరువులు ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని ఫెర్టిలైజర్స్ షాప్స్ లో నకిలీ విత్తనాలు విక్రయించకుండా అగ్రికల్చర్ అధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల ను స్ఫూర్తిగా తీసుకొని మండలంలో పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం సిపిఎం పార్టీ ఎర్రజెండా పోరాటం నిర్వహిస్తూనే ఉంటాదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచిలి వంశీకృష్ణ మర్మం చంద్రయ్య కోర్స చిలకమ్మ మండల నాయకులు ఎలమంచిలి శీను బాబు కొడాలి లోకేష్ బాబు బొల్లి సత్యనారాయణ మర్మం సమ్మక్క mdబేగ్. సోయం నాగమణి. వాగే ఖాదర్ బాబు సోయం విరాజు. కాకా కృష్ణ కొమరం చంటి మాజీ సర్పంచులు తొడం తిరుపతి రావు కల్లూరి దేవి. సోయం పార్వతి గుడ్ల రామ్మోహన్ రెడ్డి . కటోజ్ గోవర్ధన్, త్రినాధ్, అర్జున్, కొమరం రాముడు, రాంబాబు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో తెల్లం వెంకట్రావు




భద్రాచలం, జూన్ 19, ప్రజా జ్యోతి.

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, చింతాడి చిట్టిబాబు , రత్నం రజనీకాంత్, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, చుక్క సుధాకర్, చింతాడి రామకృష్ణ, మామిడి పుల్లారావు, యూత్ నాయకులు గాడి విజయ్, గాడి రాజేష్, దుమ్ముగూడెం మండల నాయకులు ఏసురత్నం, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జెకె ఓసి, అప్రంటిస్ ఉద్యోగులకు భద్రతపై అవగాహన





**ఇల్లందు, జూన్ 19, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ ఆదేశాల మేరకు బుధవారం కొత్తగూడెం రెస్క్యూ బృందంచే ఇల్లందు విటిసి మేనేజర్ మహేష్, గని మేనేజర్ శివ ప్రసాద్ అద్వర్యంలో జెకె ఓసి, అప్రంటిసి ఉద్యోగులకు భద్రత, ఫైర్ ఫైటింగ్, సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాంత్రిక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని యంత్రాల పని గంటలు పెంచాలని బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజువారి లక్ష్యాలను అధిగమించాలన్నారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులు రక్షణ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను సులువుగా అధిగమించవచ్చని రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించుటకు ప్రతి ఉద్యోగి సహకరించాలన్నారు. అనంతరం సింగరేణిలో అప్రంటిసి ఉద్యోగులకు వైసిఓఏ క్లబ్ నందు నిర్వహించిన సమావేశంలో రక్షణపై అవగాహన, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రథమ చికిత్స సిపిఆర్ ఎలా చేయాలనే దానిపై, పర్సనల్ డవలప్మెంట్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెస్క్యూ ఇంచార్జ్ అనంత రాములు, డిజియం (పర్సనల్) మోహన్ రావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**దుమ్ముగూడెం, జూన్ 19, ప్రజా జ్యోతి.**

అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాయబరేలి వయానాడ్ పార్లమెంట్ సభ్యులు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ములకపాడు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ మాట్లాడుతూ.. భారత్ జోడో యాత్ర పేరిట సుమారు 4000 కిలోమీటర్లు రాహుల్ గాంధీ పాదయాత్ర చేసి, ప్రజలతో మమేకమై వారి కష్టాలను సుఖాలను తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఉత్తేజపరుస్తూ పాదయాత్రతో పార్టీకి జీవం పోసారని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం వచ్చేలా కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ దేశానికి శ్రీరామరక్ష అని భావి ప్రధానిగా రాహుల్ గాంధీ అవుతారు అని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిరపు అప్పల రెడ్డి,నటరాజ స్వామి, జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ది దేవా, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్,డింగి సందీప్ రెడ్డి,శ్రీధర్, జిరి సత్యనారాయణ రెడ్డి, పతివాడ చంద్ర మోహన్ సల్మాన్ రాజు, నల్లబోలు సాయిరెడ్డి,సాయి లోహిత్ రెడ్డి రవి సొందే తిరుపతిరావు, పాల్గొన్నారు.

# 158 కేజీల గంజాయి పట్టివేత

***-ఒక కారు, ఇరువురు వ్యక్తులు అరెస్ట్***

***-పట్టుబడిన గంజాయి విలువ రూ. 39.50 లక్షలు***




**టేకులపల్లి, జూన్ 19, ప్రజాజ్యోతి:**

ఒరిస్సా రాష్ట్రంలోని మల్కాన్ గిరి నుంచి మహారాష్ట్ర సోలాపూర్ లకు అక్రమంగా తరలిస్తున్న 158 కిలోల గంజాయిని బుధవారం టేకులపల్లి పోలీసులు పట్టుకున్నారు. తెగులపల్లి సిఐ తాటిపాముల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రంలోని మల్కాన్ గిరి నుంచి అక్రమంగా గంజాయి రవాణా అవుతున్నట్లు సమాచారం మేరకు టేకులపల్లి ఎస్సై షేక్ సైదా రవూఫ్ సిబ్బందితో వెంకట్యా తండా వద్ద వాహనాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మారుతి బ్రీజా కారులో కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులైన పెనుగొండ వెంకటరాజు, బోదాసు తిరుపతిలో కంగారు పడడం జరిగిందని పేర్కొన్నారు. అనుమానం వచ్చి ఆ వాహనాన్ని తనిఖీ చేయగా 79 ప్యాకెట్లలో 158 కేజీల గంజాయిని గుర్తించినట్లు తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 39.50 లక్షలు ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణాపై పటిష్ట నిగా ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఎక్కడైనా అక్రమంగా గంజాయి రవాణా అవుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గంజాయి కట్టడికి ప్రజలు సైతం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై షేక్ సైదా రవూఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



**టేకులపల్లి, జూన్ 19, ప్రజాజ్యోతి:**

కాబోయే భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ 54 వ జన్మదిన వేడుకలను బుధవారం టేకులపల్లి మండల పార్టీ క్యాంప్ కార్యాలయంలో మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి సెల్ జిల్లా కన్వీనర్ రసమళ్ళ నర్సయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల. రజిని, కాంగ్రెస్ మైనార్టీ విభాగం రజియా బేగం, జిల్లా నాయకులు ఈది గణేష్, బండ్ల శ్రీనివాస్ రావు, పూన్య నాయక్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యా నాయక్, యదళపల్లి బాబు, బోడ భీముడు, మూడ్ సంజయ్, వీరన్న, బలేం ప్రకాష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ ను సస్పెండ్ చేయాలి

**- బాలింతలకు,గర్భవతులకు ఇస్తున్న కుళ్ళిన గుడ్లు..**

**- గుడ్ల కాంట్రాక్టర్ తో కుమ్మకైన అంగనవాడి టీచర్..**

**- మహాజన మహిళా సమైక్య**



**భద్రాచలం, జూన్ 19, ప్రజా జ్యోతి.**

స్థానిక ముదిరాజ్ బజార్లో మహాజన మహిళా సమైక్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం ఈ సమావేశం ఉద్దేశించి ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంలోని ముదిరాజ్ బజార్ అంగన్వాడి సెంటర్ డిగ్రీ కాలేజ్ సెంటర్లో నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్ బాలింతలకు, గర్భవతులకు, చిన్నపిల్లలకు ఇస్తున్న నాసిరికం గుడ్లను, కుళ్ళిన గుడ్లను ఇస్తూ గుడ్డు కాంట్రాక్టర్కు లాభం చేకూరేలా కమిషన్కు కక్కుర్తి పడి ప్రభుత్వాన్ని మోసం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు చిన్నపిల్లలకు మెరుగైన పౌష్టికాహార అందించేందుకు కృషి చేయాలని అంగన్వాడి టీచర్ కు బాధ్యత ఇస్తే ఈ అంగన్వాడి టీచర్ మాత్రం కాంట్రాక్టర్ ఇచ్చే కమిషన్ కక్కుర్తి పడి గర్భిణి స్త్రీలకు, బాలింతలకు చిన్న పిల్లలకు పాలు గుడ్లు భోజనం అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ అంగన్వాడి టీచర్ వృత్తిని అగౌరవ పరుస్తుందని అన్నారు. ఇలాంటి అంగన్వాడి టీచర్ వల్లన నిజాయితీగా నిస్వార్ధంగా సేవ చేస్తున్న టీచర్లకు చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని, తక్షణమే ముదిరాజ్ బజార్ సెంటర్ డిగ్రీ కాలేజ్ సెంటర్లో నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్ ను సస్పెండ్ చేసి సిబ్బందిపై ప్రభుత్వం శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గర్భవతులతో,బాలింతలతో, చిన్నపిల్లల తల్లిదండ్రులతో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, ఉపాధ్యక్షురాలు కొంచర్ల కుమారి, కృష్ణవేణి నీలాల, మాదిగ మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు గద్దల కృష్ణవేణి, కార్యదర్శి కొప్పుల నాగమణి, ఎస్ కే సల్మా, ఇల్లందుల హేమలత, చిప్పనపల్లి సమత తదితరులు పాల్గొన్నారు.

